# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌పై వైసీపీ విష ప్రచారం**

- జగన్ ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ధ్వజం

2

# ఏపీకి కేంద్రం అండ

## సీఎం చంద్రబాబుకు పూర్తి సహకారం

- గత పాలకుల తీరుతో రాష్ట్రం విధ్వంసం
- అంతకు మూడింతల సాయం చేస్తాం
- అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం
- అమరావతికి దన్ను, 2028కి పోలవరం పూర్తి
- ప్రకృతి విపత్తుల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు ఎనలేనివి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ
- ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ భవనాలు ప్రారంభం

2





## విపత్తుల్లో మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్

- హుదుద్, బుడమేరు వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశా
- శాంతిభద్రతల రక్షణలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పనితీరు భేష్
- ఉగ్రవాద, నక్సల్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- కేంద్ర సాయంతో రాష్ట్రం వెంటిలేటర్ పైనుంచి బయటపడింది
- మరింత చేయూత అవసరం
- బనకచర్లకు గోదావరి నీళ్లు తీసుకెళ్లేందుకు సాయం అందించండి
- కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షాతో కలిసి పాల్గొన్న సీఎం



3

## సీఎం సర్.. ఆల్ ది బెస్ట్!



- దావోస్ బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషెస్ చెప్పిన సీఎస్, అధికారులు
- గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన సీఎం బృందం
- ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు ప్రయాణం

4

## యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడులే లక్ష్యం

- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు బయలుదేరిన మంత్రి లోకేష్
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ

4





## ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

- ఎన్ఐడీఎం భవనం, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ప్రాంగణ ప్రారంభోత్సంలో పాల్గొన్న మంత్రి
- గన్నవరం ఎయిర్ పోర్టులో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వీడ్కోలు

5

## గ్రామ స్థాయిలోనూ విపత్తు నిర్వహణ బృందాలు



- అమిత్ షా సూచనలతో అత్యవసర సమయంలో స్పందించేలా శిక్షణ
- సమష్టిగా పోరాడి... గత ప్రభుత్వ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగాం
- కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కేంద్రం అందించిన ఎన్డీఆర్ఎఫ్ క్యాంపస్ రాష్ట్రానికి వరం
- గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిది
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

6

## వక్రబుద్ధి మార్చుకోని వైసీపీ నేతలు

- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీపై మతిలేని కూతలు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను చంపే ప్రయత్నం చేసిందే జగన్ రెడ్డి
- మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం
- ప్రత్యేక ప్యాకేజీ సీఎం చంద్రబాబు కృషివల్లేనని స్పష్టీకరణ

6



# ఏపీకి కేంద్రం అండ

- సీఎం చంద్రబాబుకు పూర్తి సహకారం
- గత పాలకుల తీరుతో రాష్ట్రం విధ్వంసం
- అంతకు మూడింతల సాయం చేస్తాం
- అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం
- అమరావతికి దన్ను, 2028కి పోలవరం పూర్తి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా భరోసా
- ప్రకృతి విపత్తులో ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు ఎనలేనివి
- ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ భవనాలు ప్రారంభం



విజయవాడ (చైతన్యరథం): ఏపీ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు.. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని అమిత్ షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు.

గన్నవరం సమీపంలోని కొండపావులూరులో ఆదివారం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) 20వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను, ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ భవనాలను, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐడీఎం) దక్షిణ భారత క్యాంపస్ కార్యాలయాన్ని ఆదివారం అమిత్ షా ప్రారంభించారు. తిరుపతి రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను కూడా వర్చువల్‌గా ప్రారంభించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ పరికరాల గ్యాలరీని సందర్శించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్, శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమర్థ నాయకత్వంలో..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం విధ్వంసానికి గురయిందన్నారు. అయితే ఎంత విధ్వంసానికి గురయిందో అంతకు మూడింతలు సాయం చేసి ఏపీని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబుకు సహకరిస్తామన్నారు. అమిత్ షా ప్రసంగం అంతా ఉత్సాహంగా సాగింది. చంద్రబాబు తన ప్రసంగంలో ఏయే అంశాలను ప్రస్తావించారో వాటన్నింటికీ అమిత్ షా భరోసా ఇచ్చారు. ఆరు నెలల్లోనే మూడు లక్షల కోట్ల రూపాయల వరకూ ప్రాజెక్టులు, సాయం అందించామన్నారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎన్‌డీఆర్‌ఎఫ్ అండగా ఉంటుందన్నారు. మనుషుల కలిగించే విపత్తుల నుంచి కాపాడటానికి ఎన్డీఏ ముందుంటుందని చెప్పారు. 2019 నుంచి ఏపీని ఏ విధంగా ధ్వంసం చేశారో మనమంతా చూశామని తెలిపారు. ఆ విధ్వంసాన్ని అధిగమించి నరేంద్ర మోదీ, చంద్రబాబు జోడీ నాయకత్వంలో ఏపీ మూడింతల ప్రగతి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షుడని, అత్యంత సమర్థతతో, దార్శనికతతో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారన్నారు. ఆరు నెలల్లో ఏపీకి మోదీ రూ. 3 లక్షల కోట్ల మేర సాయం అందించారని తెలిపారు.

2028 నాటికి పోలవరం పూర్తి చేస్తాం..

అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే మోదీ ప్రభుత్వం రాగానే రూ. 27 వేల కోట్లను హడ్కో, ప్రపంచ బ్యాంక్ ద్వారా అందించామన్నారు. స్టీల్ ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు కేంద్రం కావాల్సినంత సాయం చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి రూ.11,440 కోట్లు సాయం కింద కేంద్రం కేటాయించిందని అమిత్ షా గుర్తుచేశారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ఆంధ్రుల ఆత్మగౌరవం ముడి పడి ఉంది. సున్నితమైన అంశంలో కేంద్రం ప్రజలకు భరోసా ఇచ్చింది. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు కష్టపడ్డారు. గత ఐదేళ్లల్లో రాజధాని నిర్మాణం నిలిపివేశారు. ఇప్పుడు కూటమి వచ్చాక కేంద్రం నిధులు ఇచ్చి పనులు ప్రారంభించింది. విశాఖ రైల్వే జోన్ విషయంలో కేంద్రం మాట నిలబెట్టుకుంది. ఏపీకి జీవధార అయిన పోలవరం నిర్మాణం పూర్తి చేసి 2028 నాటికి నీరు ఇచ్చి తీరుతాం. రూ. 2 లక్షల కోట్లతో విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాం కేటాయించాం. రూ. 1600 కోట్లతో ఎయిమ్స్‌ను నిర్మించాం, లక్షా 20 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. చంద్రబాబు వెనుక మేమంతా ఉన్నాం.. ఏపీని అభివృద్ధి చేస్తాం.

ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు ఎనలేనివి

విపత్తుల సమయాల్లో ఎన్‌ఐడీఎం టీం అద్భుతమైన పని తీరు చూపింది. డిజార్డర్స్ మేనేజ్మెంట్ శిక్షణ వరకే పరిమితం కాదు. విపత్తు వస్తే... అన్ని వైపులా నుంచి సహకారం అందించాలి. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల దగ్గర నుంచి కేంద్రం వరకు కలిసి పని చేస్తే వైపరీత్యాలను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. గతంలో ఉపశమనం గురించే పాలకులు ఆలోచన చేసే వారు. ఇప్పుడు విపత్తుల బాధితులను రక్షించడం, లేదా అసలు ముందే ఇబ్బందులు రాకుండా చూసే పరిస్థితి తెచ్చాం. విపత్తును ముందే గుర్తించి ప్రజలను ఎలా సిద్ధం చేయాలనేది చూస్తున్నాం. ఎన్‌డీఆర్‌ఎఫ్ టీం మొత్తానికి నా ధన్యవాదాలు, అభినందనలు. అతి తక్కువ సమయంలో వారి నమ్మకాన్ని నిజం చేసుకునేలా సేవలు అందిస్తున్నారు. హోం మంత్రిగా ఎక్కడకి వెళ్లినా ఎన్‌డీఆర్‌ఎఫ్ టీం పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని అమిత్ షా పేర్కొన్నారు.

కేంద్ర సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడ నగరంలోని నోవాటెల్ హోటల్లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు ఈ భేటీ కొనసాగింది. కీలక అంశాలపై రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం, రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. హైందవ శంఖారావం సభ విజయం పట్ల పార్టీ నేతలు, వీహెచ్పీ నేతలకు అమిత్ షా అభినందనలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నేతలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు.

# ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌పై వైసీపీ విష ప్రచారం

- సూర్యఘర్ పథకం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- జగన్ ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం
- నేడు ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్
- చూసి ఓర్వలేకపోతున్న జగన్, వైసీపీ బ్యాచ్
- మంత్రి గొట్టిపాటి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఒక్క అవకాశం అంటూ ప్రజలను మోసం చేసి గత ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్... రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్ విషయంలోనూ విష ప్రచారం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు అంటూ వైసీపీ నేతలు సాక్షి పత్రికలో అసత్య ప్రచారం చేయడాన్ని మంత్రి ఖండించారు. గత ఐదేళ్లు విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని మంత్రి తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్‌తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్‌ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందించడాన్ని చూసి... సైకో జగన్ తట్టుకోలేక పోతున్నాడన్నారు. ఫీడర్ లెవల్ లోనే రైతులకు అందుతున్న నాణ్యమైన విద్యుత్‌ను జగన్ అండ్ కో, వైసీపీ బ్యాచ్ అసత్య ప్రచారాలతో అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని త్వరలోనే రాష్ట్రం అంతటా అమలు చేస్తామని ప్రకటించారు. అదే విధంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామని తెలిపారు. ఎటువంటి అదనపు భారాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుతో జగన్ కు వచ్చిన నష్టమేంటో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి సవాలు విసిరారు.

## జగన్ విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి...

గత ఐదేళ్ల పాలన సాక్షిగా... జగన్ చేసిన విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి కూడా వెళ్లిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. దేశంలో జరిగే అభివృద్ధి సంబంధ విప్లవాత్మకమైన మార్పులను అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారన్నారు. అదే విధంగా ఎటువంటి మంచి పథకంపైన అయినా విషం చిమ్మి, వ్యవస్థలను నాశనం చేసే విషయంలో జగన్ ముందు ఉంటాడని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో... జగన్ గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా అంటూ వైసీపీ నేతలను మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర - రాష్ట్ర ప్రాయోజిక పథకాలైన..సూర్య ఘర్, పీఎం కుసుమ్ అమలుతో విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సూర్యఘర్ పథకంలో విద్యుత్ గృహ వినియోగదారులకు, పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సంబంధించి వ్యవసాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అందడంతో పాటు మిగులు కరెంట్‌ను గ్రిడ్‌కు పంపి వినియోగదారులు ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కూడా



ఉందని వెల్లడించారు. పథకాలు పూర్తి స్థాయి అమలు తరువాత వాటి ప్రయోజనాలు మరింతగా ప్రజలకు చేరతాయని మంత్రి స్పష్టం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కేంద్ర పథకాలను, కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుని ప్రజలకు లబ్ధి చేకూరేలా వాటిని అమలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ మూకలు సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి ధ్వజమెత్తారు. ఇటువంటి విష ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.



# విపత్తుల్లో మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్



- హుదుద్, బుడమేరు వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశా
- శాంతిభద్రతల రక్షణలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా పనితీరు భేష్
- ఉగ్రవాద, నక్సల్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- కేంద్ర సాయంతో రాష్ట్రం వెంటిలేటర్ పైనుంచి బయటపడింది
- మరింత చేయూత అవసరం
- బనకచర్లకు గోదావరి నీళ్లు తీసుకెళ్లేందుకు సాయం అందించండి
- కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షాతో కలిసి పాల్గొన్న సీఎం
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ భవనాలు ప్రారంభం

అమరావతి (చైతన్యరథం): ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి. మన దేశంలో వచ్చిన విపత్తులతో పాటు 2011లో జపాన్, 2015లో నేపాల్, 2023లో టర్కీలో విపత్తులు వచ్చిన సమయంలో కూడా మన ఎన్డీఆర్ఎఫ్ సేవలందించింది. 2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కృష్ణా జిల్లా, కొండపావులూరులో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) 20వ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడీఎమ్) సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. 2014లో ఆనాటి రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాపన చేశారని, ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్యనాయుడు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌కు 50 ఎకరాలు, ఎన్ఐడీఎం ప్రాంగణం నిర్మాణానికి 10 ఎకరాల భూమి ఇచ్చామని, రెండూ పూర్తయి హెూంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## అమిత్‌షా పనితీరు చూస్తే అసూయ

భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది కేంద్ర హెూంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమిత్‌షా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు. అమిత్‌షాతో నేను ఎప్పుడు సమావేశమైనా వినూత్నమైన తన ఆలోచనలను పంచుకుంటారు. ఐదేళ్ల పాటు రాష్ట్రం చాలా విధ్వంసానికి గురైంది, ఎప్పటిలాగా కాకుండా వినూత్న ఆలో చనలతో ముందుకెళ్లాలని నాకు సలహా ఇచ్చారు. దీనికి నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. వినూత్నంగా ఆలోచిస్తేనే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది. వికసిత్ భారత్ పేరుతో 2047 విజన్‌ను ప్రధాని మోదీ విడుదల చేశారు. టెక్నాలజీపైనా ఫోకస్ పెట్టడంతో పాటు గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ గురించి అమిత్ షా చెప్పారు. 2047 నాటికి నెంబర్ వన్ స్థానంలో మన దేశం ఉంటుంది...దీన్ని ఆపడం ఎవరి తరమూ కాదని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## వడ్డీలు కడుతూ అభివృద్ధిలో ముందుకెళ్తున్నాం

2014లో జరిగిన రాష్ట్ర విభజన, 2019లో వచ్చిన అసమర్థ ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అయినా కేంద్రం మద్దతుతో సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం మాలో ఉంది. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. అయినా ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. కేంద్ర సాయంతో 2027, ఏప్రిల్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఉత్తరాంధ్ర వాసులు చిరకాల ఆకాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బీపీసీఎల్‌కు ప్రధాని మోదీ ఇటీవల శంకుస్థాపన చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత చేయూత అవసరమని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సాయం చేయండి

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం. గోదావరి–బనకచర్ల అనుసంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పీపీపీ విధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచిస్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని విన్నవిస్తున్నామని అమిత్‌షాను వేదిక పైనుంచే సీఎం చంద్రబాబు కోరారు.





# సీఎం సర్..ఆల్ ది బెస్ట్!

- దావోస్ బయలుదేరిన సీఎం చంద్రబాబుకు సీఎస్, అధికారుల శుభాకాంక్షలు
- గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన సీఎం బృందం
- ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు ప్రయాణం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు బయలుదేరారు. సీఎం తన నివాసం నుంచి ఆదివారం గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి దావోస్ వెళ్లే అధికారుల బృందంతో కలిసి ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటకు జ్యూరిచ్ కు వెళ్లనున్నారు. సోమవారం ఉదయం జ్యూరిచ్‌లో పలు సమావేశాల్లో సీఎం పాల్గొననున్నారు. జ్యూరిచ్‌లో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ అవుతారు. తరువాత హయత్ హెూటల్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు.





అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్ లో జరిగే డబ్ల్యుఈఎఫ్ (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు వెళుతున్న ముఖ్యమంత్రికి అధికారులు విషెస్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సీఎంవో అధికారులు.. సీఎం సర్....ఆల్ ది బెస్ట్ అంటూ విషెస్ చెప్పారు. దావోస్ పర్యటన ఫలవంతం అవ్వాలని, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.

**ప్రపంచ పెట్టుబడుల మ్యాప్‌లో ఏపీ..**

ప్రపంచ పెట్టుబడుల యవనికపై ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి సగర్వంగా నిలబెట్టే ధ్యేయంతో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యుఈఎఫ్) సదస్సులో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డబ్ల్యుఈఎఫ్ 55వ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు తన నాయకత్వంలో ఏపీ బృందం బయలుదేరి వెళుతోందన్నారు.

# యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడులే లక్ష్యం

- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు బయలుదేరిన మంత్రి లోకేష్
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడులు, ఉపాధికల్పన టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి ముంబాయి నుంచి దావోస్ పయనమయ్యారు. ఈనెల 20నుంచి 24వరకు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యుఈఎఫ్) సదస్సుకు హాజరుకానున్నారు. జ్యూరిచ్ కాలమానం ప్రకారం 20వ తేదీ ఉదయం 6.10గంటలకు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో ల్యాండ్ అవుతారు. ఉదయం 10గంటలకు జ్యూరిచ్‌లోని హెూటల్ హిల్డన్‌లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీ అవుతారు. 10.20 నుంచి 11గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పరిశ్రమ పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.00 గంటలకు స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. 11.40గంటలకు ముఖ్యమంత్రితో కలసి తెలుగు డయాస్పోరా ఆధ్వర్యాన నిర్వహించే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30గంటలకు జ్యూరిచ్ నుంచి దావోస్ బయలుదేరి వెళతారు. రాత్రి 7.15గంటలకు దావోస్ ప్లీనరీ హాల్ లాబీలో ముఖ్యమంత్రితో కలిసి గ్లోబల్ పారిశ్రామికవేత్తల నెట్ వర్కింగ్ డిన్నర్‌కు హాజరై రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను వివరిస్తారు. రాత్రి 8.30 గంటలకు ప్రపంచ ఉక్కు దిగ్గజం లక్ష్మీమిట్టల్ తో భేటీ రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తారు.

ఐదురోజులపాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50మందికి పైగా అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికరంగ




పెద్దలతో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా విద్యారంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై విద్యారంగ గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు. ఇంటిలిజెంట్ పరిశ్రమల కోసం మెరుగైన పర్యావరణ వ్యవస్థ నిర్మాణం (Building the Ecosystem for Intelligent Industries), అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం (AI energy impact), జెండర్ పారిటీ స్ప్రింట్ ఛాంపియన్స్ (Gender parity Sprint Champions) అంశాలపై ప్రముఖులతో నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు. నెక్స్ట్ జెన్ ఎఐ, డాటా ఫ్యాక్టరీ, ఎఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాలపై ఎన్ విడియా ప్రతినిధులు, ఎఐ ఫర్ గుడ్ గవర్నెన్స్ పై గూగుల్ సంస్థ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. గ్లోబల్ ఎకనామీ స్థితిగతులు – లేబర్ మార్కెట్‌పై ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రభావం (The Transmission impact of AI on Global Economies & Labour Markets) అనే అంశంపై వైట్ షీల్డ్ తో, వాతావరణ ఉద్యమ భవిష్యత్తు ప్రభావంపై (What does the future hold for climate movement) అంశంపై స్వనీతి ఇనిషియేటివ్ ప్రతినిధులతో, వార్షిక లీడర్ ఫోరమ్ పునరుద్ధరణ (Renew Annual Leader Forum)పై నిర్వహించే సమావేశాలకు మంత్రి లోకేష్ హాజరు కానున్నారు.

ప్రత్యేకించి దావోస్ లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఏపీ పెవిలియన్ లో ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న 30మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలు, పెట్టుబడులకు మెరుగైన పర్యావరణ వ్యవస్థ, ఏపీలో అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల గురించి వారికి వివరిస్తారు. సిఎన్‌బిసి, టివి 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్‌కు హాజరవుతారు. భారత్ – డెన్మార్క్ మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ను బలోపేతం చేయడంపై నిర్వహించే సదస్సుతోపాటు కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించే కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరవుతారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్తున్న మంత్రి లోకేష్ వైపు పారిశ్రామికవర్గాలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి.

ఏనుగుల దాడిలో ఉపసర్పంచ్ రాకేష్ మృతిపై

# సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్యరథం): ఏనుగుల దాడిలో చంద్రగిరి మండలం, కందుల వారిపల్లె ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. పంటపొలాలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును తరిమే క్రమంలో ఏనుగుల దాడిలో రాకేష్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుగ్గా పాల్గొనే పసుపు సైనికుడు రాకేష్ మృతి బాధాకరమని అన్నారు. పోరాటపటిమతో అనతికాలంలోనే గుర్తింపు పొందిన యువకెరటం రాకేష్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. రాకేష్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం...అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# రాకేష్ మృతి బాధాకరం: మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం):ఏనుగుల దాడిలో తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, కందులవారిపల్లె ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి మృతిచెందడం బాధాకరమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. కొంగరవారిపల్లెలో ఏనుగులు సంచరిస్తున్నాయనే సమాచారంతో వాటిని తరిమేందుకు వెళ్లిన రాకేష్ పై ఏనుగులు దాడిచేయడంతో ఆయన మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుగ్గా ఉండే రాకేష్.. పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషిచేశారు. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానంటూ వారి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

**- ఎన్ఐడీఎం భవనం, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ప్రాంగణ ప్రారంభోత్సంలో పాల్గొన్న మంత్రి**

**- గన్నవరం ఎయిర్ పోర్టులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు వీడ్కోలు**

విజయవాడ (చైతన్యరథం): కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో నిర్వహించిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్డీఆర్ఎఫ్) 20వ వ్యవస్థాపక దినోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజమండ్రి ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడీఎం) భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాన్ని హెూం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి లోకేష్ పరిశీలించారు. సంస్థకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కనాటారు. విపత్తులను ఎలా ఎదుర్కోవాలో విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు. అనంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి మంత్రి లోకేష్ వీడ్కోలు పలికారు.
























# గ్రామ స్థాయిలోనూ విపత్తు నిర్వహణ బృందాలు



- అమిత్ షా సూచనలతో అత్యవసర సమయంలో స్పందించేలా శిక్షణ
- జాతీయ విపత్తు నిర్వహణ బృందాలతో సమన్వయం
- సమష్టిగా పోరాడి... గత ప్రభుత్వ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగాం
- కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కేంద్రం అందించిన ఎన్డీఆర్ఎఫ్ క్యాంపస్ రాష్ట్రానికి వరం
- కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిది
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ (చైతన్యరథం): విపత్తు నిర్వహణ గ్రామ స్థాయిలోనూ జరగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రతి పంచాయతీలోనూ అత్యవసర సమయంలో వేగంగా స్పందించేందుకు విపత్తు నిర్వహణ బృందాలు అవసరం అని చెప్పిన కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షా మాటలు సదా ఆచరణీయం. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ దీనిపై ఓ పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. ప్రతి పంచాయతీ పరిధిలో విపత్తు సమయంలో సత్వరం స్పందించి, ఆపదలో ఉన్న వారిని కాపాడే బృందాలను తయారు చేస్తాం. వారికి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధులతో తగిన విధంగా శిక్షణ కల్పించి, వారి మార్గదర్శకంలో ముందుకు వెళ్లేలా పని చేస్తామని చెప్పారు. ఆదివారం ఉదయం గన్నవరం నియోజక వర్గం కొండపావులూరులో నిర్మితమైన పదో ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్ భవనం, ఎన్ఐడీఎం ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితతో కలిసి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) ప్రాంగణాన్ని సకల హంగులతో ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో భారీ తీర రేఖను కలిగిన మూడో రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సేవలు ఎంతగానో ఉప యోగపడతాయి. తుపాన్ల తాకిడి అధికంగా ఉండే ఆంధ్రప్రదేశ్‌కు అనుకోని విపత్తులు సంభవిస్తాయి. ఈ విపత్తుల కారణంగా తీర రేఖ పొడవునా నివసించే మత్స్యకారులు, ఇతర వర్గాల ప్రజల జీవనాలు అతలా కుతలం అవుతున్నాయి. వేగంగా స్పందించి, ఆపదలో ఉన్న వారిని నిమిషాల్లో కాపాడటంలో తర్ఫీదు పొందిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దక్షిణ భారత దేశానికి సంబంధించిన ప్రధాన ప్రాంగణం రాష్ట్రంలో ఉండటం వల్ల రాష్ట్రానికి పెద్ద భరోసా దక్కినట్లే. దీన్ని అందించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి కేంద్రం అందించిన అతి పెద్ద భరోసాగా భావిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### ఎన్ఐడీఎం సేవలు అమూల్యమైనవి

గతంలో విశాఖపట్నంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ ఘటనలో, అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన అమ్మోనియా గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో, విజయవాడకి అనుకోని విధంగా వరదలు ముంచెత్తిన సందర్భంలో కాని.. ఏ సమయంలో చూసుకున్నా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ స్పందించిన తీరు అమోఘం.. అమూల్యం. ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డుపెట్టి మరీ విపత్తులో ఈ సంస్థ సభ్యులు స్పందించే తీరు అద్భుతం. అదే విధంగా విపత్తుల సమయంలో ప్రజలందరికీ జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఆఫ్) ఓ రక్షణ వలయంగా నిలుస్తోంది. 18 ఏళ్ల కాలంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ 1,55,700 మంది ప్రాణాలను కాపాడగలిగింది. 8,62,084 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగింది. విపత్తుల సమయంలో చనిపోతే మన వారి కడసారి చూపు అయినా దక్కుతుందా అని ఆలోచిస్తాం. అలాంటిది విపత్తులో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతులను కడసారి తమ వారికి చూపించగలిగాయి విపత్తు నిర్వహణ దళాలు. ఈ 18 ఏళ్లలో దాదాపు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ చేయడం వారి సేవలు ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి. వారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. జపాన్, నెదర్లాండ్స్ దేశాలు విపత్తు నిర్వహణలో తమదైన రీతిలో ముందుకు వెళ్తున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ కూడా నూతన హంగులతో, సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు వెళ్తోంది. దీనికి ప్రధాని మోదీ చూపుతున్న చొరవ అద్భుతం అని పవన్ కళ్యాణ్ కొనియాడారు.

### వికసిత్ భారత్‌లో విపత్తుల నిర్వహణ కీలకం

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్‌లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనా వేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్‌ను సాధించే దిశగా ప్రధాని మోదీ చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ప్రధాని మోదీ అందిస్తున్న చేయూత, సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోందని పవన్ కళ్యాణ్ అన్నారు.

### మానవ విపత్తులు కూడా ఉంటాయి


విపత్తులు కేవలం ప్రకృతి సంబంధమైనవి మాత్రమే కాదు. మానవులు చేసినవి కూడా ఉంటాయి. 2024 ఎన్నికల్లో గత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రంలో ఏ స్థాయి విపత్తు ఉండేదో ఊహించాలి. అలాంటి విపత్తు నుంచి ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రజలను కాపాడింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సూచనలతో, చంద్రబాబు నాయకత్వంలో కలసి పని చేసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి. ప్రజలను గత ప్రభుత్వ విపత్తు నుంచి కాపాడగలిగాము. అదే ఈ రోజున ఇక్కడ ఈ ప్రాంగణం ప్రారంభించడానికి దోహదపడింది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరిన నాటి నుంచి కేంద్రం అందిస్తున్న సహకారం అమోఘం. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి అభివృద్ధి సూచిక అని భావిస్తున్నాం. ఇక నుంచి రాష్ట్రానికి మంచి ప్రభుత్వంలో మంచి రోజులు రానున్నాయని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వక్రబుద్ధి మార్చుకోని వైసీపీ నేతలు

- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీపై మతిలేని కూతలు
- విశాఖ స్టీల్ ప్లాంట్ ను చంపే ప్రయత్నం చేసిందే జగన్ రెడ్డి
- మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం
- ప్రత్యేక ప్యాకేజీ సీఎం చంద్రబాబు కృషివల్లేనని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించడాన్ని అన్ని పక్షాల పార్టీలు ఆహ్వానిస్తుంటే... చంద్రబాబు ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కడుపుమండి వైసీపీ మరోసారి తన కుట్ర బుద్ధిని చూపిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సిగ్గు, శరం లేవని ఘాటుగా విమర్శించారు. ఉత్తరాంధ్రకు ఊపిరి అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఐదేళ్ల పాటు ఏం ఉద్యమం చేశాడో బొత్స చెప్పాలి. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి... ఇప్పుడు నీతులు చెబుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం గత ఐదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ అనేక పోరాటాలు చేసింది. స్టీల్‌ప్లాంట్ కు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తే స్వాగతించాల్సింది పోయి తప్పుడు కూతలు కూయడం వైసీపీ నేతలకే చెల్లింది. వైసీపీ హయాంలో సీఎం జగన్ తన కేసుల మాఫీ కోసం, స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రానికి ఐదేళ్ల పాటు అన్యాయం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం వైసీపీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాకే ఆ నిర్ణయం తీసుకున్నామని స్వయంగా అప్పటి కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించిన సంగతి మరిచిపోయారా? వైసీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా రాష్ట్రం కోసం చేయలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే విశాఖ రైల్వే జోన్ కు శంకుస్థాపన చేశాం. రూ.2 లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించాం. దాదాపు మూడు ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేశాం. పోలవరం ప్రాజెక్ట్ పనులు మొదలుపెట్టాం. ఐదేళ్ల పాటు గతకులమయమైన రాష్ట్ర రహదారులను ఆరు నెలల్లో బాగు చేశాం. ఇంకా మొద్దునిద్రలో ఉన్న వైసీపీ నేతలు ఇప్పుడు మీడియా ముందుకొచ్చి డ్రామాలాడుతున్నారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీని వైసీపీ మాజీ మంత్రి ఒకరు స్వాగతిస్తుంటే... మరో మాజీ మంత్రి వ్యతిరేకిస్తున్నారు. అసలు మీ పార్టీ నేతలకే నిర్దిష్ట వైఖరి లేదు. పిచ్చి తగ్గడానికి మందుల కోసం మీ నాయకుడు లండన్ పోయాడు...మరో నాలుగు మందులు ఎక్కువ మీకు కూడా తెప్పించుకోండి. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటం కోసం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. దాని ప్రకారమే ఆరు నెలలుగా ఢిల్లీకి అనేక సార్లు తిరిగి ఈ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించేలా కృషి చేశారు. చంద్రబాబు దార్శనికతకు... జగన్ రెడ్డి స్వార్థ రాజకీయాలకు ఆరు నెలల మా పాలనే నిదర్శనం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరిని జగన్ రెడ్డి తీస్తే ... అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఊపిరి పోశారు. ఉత్తరాంధ్రకు ఇంత మేలు జరుగుతుంటే ఇప్పటికైనా వైసీపీ నాయకులు వక్రబుద్ధిని మార్చుకొని స్వాగతించాలి.



# తిరుమల శ్రీవారికి భూరి విరాళం

## రూ. 6 కోట్లు అందచేసిన చెన్నైకి చెందిన భక్తుడు

తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు భూరి విరాళం సమర్పించారు. రూ.6 కోట్ల మొత్తాన్ని టీటీడీ ట్రస్టులకు అందచేశారు. ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టు కోసం రూ. కోటి విలువైన డీడీలను రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. టీటీడీకి చెందిన వివిధ ట్రస్టులకు ఆయన గతంలోనూ భారీగా విరాళాలు ఇచ్చారు.

### అయోధ్య రాముడికి టీటీడీ చైర్మన్ పట్టు వస్త్రాలు సమర్పణ

టీటీడీ తరపున అయోధ్య శ్రీ రాముడికి చైర్మన్ బీఆర్ నాయుడు సతీ సమేతంగా ఆదివారం పట్టువస్త్రాలు సమర్పించారు. అయోధ్య ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ చైర్మన్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ బృందం స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్ళి శ్రీరాముడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు టీటీడీ బృందానికి ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, హెచ్‌డీపీపీ సెక్రెటరీ శ్రీరామ్ రఘునాథ్, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ముఖ్య అర్చకులు గోపీనాథ్ దీక్షితులు, బొక్కసం ఇన్ ఛార్జ్ గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకారం

● ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హామీ ● అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

● హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



ఎస్ కోట, (చైతన్యరథం): లక్కవరపుకోటలోని తన క్యాంపు కార్యాలయంలో ఎస్ కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారిని ఆదివారం సోంపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సోంపురం గ్రామానికి చెందిన ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తోటకళ్లాల వరకు 1.4 కి.మీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఆర్ అండ్ బి డీఈని వివరణ కోరారు. గ్రామ సభ తీర్మానం ద్వారా ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అలాగే తక్షణమే రోడ్డు నిర్మాణానికి తగు నిధుల వ్యయాన్ని అంచనా వెయ్యాలని డీఈని కోరారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తమ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి తీసుకున్న చొరవ పట్ల సోంపురం గ్రామస్థులందరు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ నెక్కల సత్యనారాయణ, మళ్ల రమణ, నీటీ సంఘం అధ్యక్షులు జాగరపు రాము, గొర్రిపోటు నల్లబాబు, గొర్రిపోటు శేఖర్, చల్ల నాయడు, గొర్రిపోటు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# వినదగు పద్యం చెప్పిన యోగి వేమన

● శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

● కలెక్టరేట్‌లో ఘనంగా వేమన జయంతి కార్యక్రమం

(శ్రీకాకుళం, (చైతన్యరథం): యోగివేమన ప్రజాకవి అని, గొప్ప తాత్వికవేత్త అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆదివారం యోగివేమన జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు ఎంత సరళంగా, స్పష్టంగా, అర్థవంతంగా ఉంటాయో ఆ పద్యాలకు ఉన్న ఆదరణ తెలియజేస్తుందన్నారు. విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగు వారు ఉండరని ఎమ్మెల్యే చెప్పారు. వానకు తడవని, వేమన పద్యం చదవని వారు ఉండరనే నానుడి ఇప్పటికీ ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని వేమన మెప్పించాడన్నారు. ఆటవెలదితో అద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు ఇమిడ్చారు వేమన అని వివరించారు. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శిర రమణయ్య, జిల్లా అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా త్యాగరాజ స్వామి ఉత్సవాలు

## పాల్గొన్న ప్రముఖులు

## మైమరపించిన గీతాలాపనలు

## ఆకట్టుకున్న గాయకులు

శ్రీకాకుళం, (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గం, కవిటి మండలం, గొండ్యాల పుట్టుగా. కేంద్రంగా సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి 178వ ఆరాధనోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ బెందాళం అశోక్ బాబుతో పాటు కవిటి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బెందాళం రమేష్, సంగీత కళాకారులు. రెల్ల. జోగారావు , గొండ్యాల కృష్ణారావు, రవి, పి రియా. నర్సింగరావు. పండి తిరుపతిరావు, పి.దేవేంద్ర మూర్తి. కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ?? సోంపేట మండలం , పొత్తర కొండ, శారదాపురం , గ్రామపంచాయతీలొ అనంతరం..?? కంచిలి మండలం, బాసు బంజీరి, మరియు మండపల్లి వివిధ గ్రామ పంచాయతీల్లో జరుగు వివిధ శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సోంపేట,, కంచిలి మండలం నాయకులు, సోంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మద్దిల నాగేష్, సోంపేట తాజా జెడ్పిటిసి మాజీ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సురాడ చంద్రమోహన్ మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, బంగారు. కోరయ్య ,జగదీష్ పట్నాయక్, మద్దిల ఆనందరావు, ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ముఖ్య నాయకులు. స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కచేరీలో ఆలపించిన కీర్తనలు ఆసుతులను ఆకట్టుకున్నాయి.





# వికసిత్ పంచాయత్ లక్ష్యంగా గ్రామాభివృద్ధికి కృషి

- పైలట్ ప్రాజెక్ట్‌కు రూరల్ నియోజకవర్గాల్లో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు
- ఫిబ్రవరి 3 నుండి ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ
- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ స్పష్టీకరణ
- ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వుండే విధంగా కృషి చేయనున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హెూటల్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశకు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్నర సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి.. నాలుగు నియోజకవర్గాలకు కలిపి 32 మందికి



హైదరాబాద్‌లోని ఎన్.ఐ.ఆర్.డిలో శిక్షణ అందిస్తామన్నారు. పదిహేను రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు.

వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్ (పేదరికం లేని గ్రామం)గా ఏ విధంగా తీర్చి దిద్దుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డిలో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ఉత్పత్తులకు సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థలతో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దీలిప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు పెమ్మసాని వీడ్కోలు

విజయవాడ (చైతన్యరథం): కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వీడ్కోలు పలికారు. గన్నవరం నియోజకవర్గంలోని కొండపావులూరులో జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకలకు విశిష్ట అతిథిగా పాల్గొన్న అమిత్ షా రెండు రోజుల పర్యటనను ఏపీలో ముగించుకున్నారు. కాగా ఆదివారం ఢిల్లీకి ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమైన ఆయనను గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పెమ్మసాని కలిశారు. అమిత్ షాకు పుష్పగుచ్ఛం అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు, సహకారం అందుతాయని ఆశిస్తున్నట్లుగా అమిత్ షాకి తెలిపారు.



# వెంకటాపురంలో విదేశీ పక్షుల సందడి

విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం వెంకటాపురంలో విదేశీ పక్షుల సందడి మొదలైంది. ఇక్కడ పక్షుల కోలాహలం చూపరులను ఆకట్టుకుంటోంది. జంటగా వేల కి.మీ. ప్రయాణించి గ్రామానికి వస్తున్న పక్షులు సంతానంతో తిరిగి వెళ్తాయి. కొన్ని దశాబ్దాలుగా అవి గ్రామానికి వస్తున్న నేపథ్యంలో స్థానికులు వాటిని కన్నబిడ్డల్లా సాకుతూ ప్రేమను చాటుకుంటున్నారు.

రష్యాలోని సైబీరియా ప్రాంతం, ఆస్ట్రేలియా ఖండం నుంచి ఈ పక్షులు కేవలం సంతానోత్పత్తికే ఇక్కడికి వస్తున్నాయి. వేల కి.మీ. ప్రయాణించి ఇక్కడికి చేరుకుంటున్నట్లు పక్షి ప్రేమికులు చెబుతున్నారు. గ్రామంలోని భారీ వృక్షాలే వాటికి ఆవాస కేంద్రాలు ఉంటున్నాయి. ఏటా డిసెంబరు నెలాఖరు నుంచి పక్షుల రాక మొదలవుతుంది. రాగానే గ్రామంలోని వృక్షాలపై గూళ్లు కట్టుకుంటాయి. ఆ గూళ్లలో ఆడపక్షి గుడ్లు పెట్టి పొదుగుతుంది. మగ పక్షి వేట సాగిస్తుంది. గుడ్ల నుంచి పిల్లలు రాగానే గూళ్లలోనే పెంచుతాయి. వాటిని జూన్ వరకు సాకుతాయి. ఎగిరే శక్తి రాగానే మొత్తం కలిసి స్వదేశానికి ఎగిరిపోతాయి. మొత్తం ఆరు నెలలు ఇక్కడ సందడి చేస్తాయి.

ఈ పక్షిని పెయింటెడ్ స్టార్క్ అని పిలుస్తుంటారు. పొడవైన ముక్కు, ఎర్రని కాళ్లతో ఉంటుంది. ఎర్రకాళ్ల కొంగ అని స్థానికంగా పిలుచుకుంటారు. ఇది బాగా ఎత్తులో ఎగురుతోంది. కొద్దిసేపు మాత్రమే రెక్కలు ఆడించి ఎక్కువ దూరం ప్రయాణిస్తుంది.

వెంకటాపురం గ్రామానికి సుమారు 2 కి. మీ. దూరంలో మునేరు ఉంది. పక్షులు వచ్చే సమయానికి ఏటిలో నీటి ప్రవాహం తగ్గుతుంది. పాయల్లో లోతు తక్కువగా ఉంటుంది. సుమారు అడుగు నుంచి రెండు అడుగుల మేర నీటిలో దిగి చేపలు పట్టుకుంటాయి. పొడవైన ముక్కుతో అర కిలో చేపను సైతం నోట కరచుకొని ఎగురుతాయి.

గతంలో ఊరిలో, గ్రామం చుట్టూ భారీ వృక్షాలు వందల్లో ఉండేవి. క్రమేణా కొన్ని దెబ్బతిని వాటి సంఖ్య పదుల్లోకి వచ్చింది. ఫలితంగా వచ్చే పక్షుల సంఖ్య ఏటా తగ్గుతోంది. కొల్లేరులో పక్షులకు ప్రత్యేక ఆవాసాలు కల్పించినట్లు వెంకటాపురంలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



### తొలిసారిగా సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు

# ఏఎన్‌యు మహిళా జట్టు ఎంపిక

గుంటూరు (చైతన్యరథం): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపించి 47 ఏళ్ల తర్వాత తొలిసారి క్రికెట్‌లో



మహిళా జట్టును ఎంపిక చేసింది. మినాజ్ కౌసర్ సారథ్యంలోని 15 మంది సభ్యుల జట్టు ఈనెల 23 నుంచి 28 వరకు మైసూర్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలో పాల్గొననుంది. ఈ సందర్భంగా జట్టును ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ సింహాచలం, వ్యాయామ కళాశాల సంచాలకులు ఆచార్య పాల్‌కుమార్ అభినందించారు. పాల్ కుమార్ మాట్లాడుతూ.. రేపల్లెలోని సాధన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏఎన్ఐయూలో అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు. అందులో సత్తాచాటిన 15 నుంచి 20 మందిని ఎంపిక చేసి 5 రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. సాధన డిగ్రీ కళాశాల పీఈడీ ప్రేమకుమార్ జట్టు మేనేజర్‌గా వ్యవహరిస్తారని చెప్పారు.

# అభివృద్ధిలో ఆర్యవైశ్యులదే కీలక పాత్ర

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**అమర శ్రీరామ్ మూర్తికి అభినందనలు**

**వ్యాపారాలకు చిరునామా ఆర్యవైశ్యులే**

**గత వైసీపీ హయాంలో చాలా ఇబ్బందులు పడ్డారు**

**కూటమి ప్రభుత్వంలో స్వేచ్ఛగా వ్యాపారాలు**

*దర్శి, చైతన్యరథం) :* ముండ్లమూరు మండలం, వేంపాడు ఆజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం ముండ్లమూరు మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు అమర శ్రీరామ్ మూర్తి ప్రమాణస్వీకార కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాకర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలన్నా, వ్యాపారాలు అభివృద్ధి చెందాలన్నా ఆర్యవైశ్యుల పాత్ర కీలకమన్నారు. వ్యాపారాలకు కేరాఫ్గా ఆర్యవైశ్యులు ఉన్నారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఏ గ్రామంలో చూసినా ఆర్యవైశ్యులు వ్యాపారం చేస్తూ ఆ గ్రామ అభివృద్ధికి, ఆ ప్రాంతా అభివృద్ధికి దోహద పడుతుంటారన్నారు. మారిన కాలంలో ఆర్యవైశ్యుల కు ధీటుగా కొందరు వ్యాపారం లోకి వచ్చినప్పటికీ, ఆర్యవైశ్యులకు ఉన్న కమిట్మెంట్ ఇతర వర్గాలకు ఉండదన్నది తన అభిప్రాయమన్నారు. అయితే వ్యాపారం సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వాల సహకారం అవసరమవుతుందన్నారు. గత ఐదేళ్లలో ఎవరూ స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి కనిపించలేదన్నారు. బెదిరింపులు, బ్లాక్మెయిలింగ్, దాడులు దౌర్జన్యాలతో ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారస్తులంతా తెలంగాణ రాష్ట్రానికి వలసలు వెళ్లారన్నారు. ఏడు నెలల కూటమి పాలనలో వ్యాపారస్తులంతా స్వేచ్ఛగా ఆనందంగా వ్యాపారాలు చేసుకుంటూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా ఉంటున్నారన్నారు. వీరిలో ఆర్యవైశ్యులే ప్రముఖులన్నారు. ఆర్యవైశ్యులకు మన కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మాజీ ముఖ్య మంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వర్ధంతి కార్యక్రమాలలో కూడా గత ముఖ్యమంత్రి పాల్గొనే పరిస్థితుల్లో లేరంటే ఆర్యవైశ్యులపై గత ప్రభుత్వం ఎంత కక్ష సాధింపు చేపట్టిందో అందరికీ తెలుసన్నారు. జే టాక్స్లతో పాటు స్థానికంగా ఉండే ఎమ్మెల్యేల టాక్స్లు కూడా ఎక్కువైపోయి వ్యాపారస్తులకు అభద్రత పెరిగిపోయి వ్యాపారాలన్నీ మానేసి పక్క రాష్ట్రాలకు పారిపోయిన దౌర్భాగ్య పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటోందన్నారు. దర్శి ప్రాంతంలో వ్యాపారస్తులు అందరూ వచ్చి మీ ప్రభుత్వం వచ్చాక మేము



ఎంతో సంతోషంగా ఉన్నామని చెబుతుంటే ఆనందం కలుగుతోందన్నారు. మామూళ్ల కోసం, కమీషన్ల కోసం, వాటాల కోసం దాడులు బెదిరింపులు లేవని మీరు చెప్పినట్లే వ్యాపారాలు స్వేచ్ఛగా జరుగుతున్నాయి. కొలతల పేర్లతో కమర్షియల్ ట్యాక్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్ల పేర్లతో, పొల్యూషన్ పేరుతో, రెవిన్యూ మున్సిపల్ అధికారుల పేర్లుతో నిత్యం వ్యాపారుల మీద దాడులు చేస్తూ దౌర్జన్యాలు చేస్తూ కమిషన్లు ముక్కు పిండి వసూలు చేసిన పరిస్థితులు గతంలో చూసామన్నారు. మీరు కనీసం మమ్మల్ని పిలిచి కూడా మాట్లాడలేదు అందుకే మిమ్మల్ని ఎంతగానో అభిమానిస్తున్నాం గౌరవిస్తున్నాం. మిమ్మల్ని సత్కరించుకుంటామమ్మ అనడం సంతృప్తిగా ఉందన్నారు. మా దగ్గరకు కొంతమంది వచ్చి మనకు ఎన్నికల్లో పనిచేయలేదని ఓట్లు వేయలేదని వ్యతిరేకంగా పనిచేశారని వారిని ఇబ్బంది పెట్టాలని అంటారన్నారు. మన ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదని మనది అభివృద్ధి ప్రభుత్వమని సంక్షేమ ప్రభుత్వం అని వారికి చెప్పి పంపిస్తుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్, యువనేత ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు అభివృద్ధి ధ్యేయంగా గత వైసీపీ మాదిరిగా విధ్వంసం కాదు, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని వారు కంటున్న కలలను మనం నిజం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్యవైశ్యులకు తమ ప్రభుత్వం తాము సంపూర్ణంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ అవకాశం ఇచ్చిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. యువకులు ఉత్సాహవంతులు అమర శ్రీరామ్ మూర్తికి ముండ్లమూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నియమితులు అవ్వడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య హక్కుల కోసం, వ్యాపారాల అభివృద్ధి కోసం ఆయన కృషి ఉంటుందని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంత రావు, ఆర్యవైశ్య టీడీపీ నాయకులు బొగ్గవరపు సుబ్బారావు, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజల కోసమే, ప్రజల్లోనే

**నెల్లూరు రూరల్ టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**

*నెల్లూరు, (చైతన్యరథం) :* నెల్లూరు రూరల్ పరిధిలోని సజ్జాపురం గ్రామంలో గడపగడపకూ కోటంరెడ్డి 12వ రోజు ఆదివారం జరిగింది. సజ్జాపురం గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో మహిళలు హారతి ఇచ్చి, నుదుటున తిలకం దిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామన్నారు.



# తిరుపతి సంఘటనలో వైసీపీ ప్రమేయంపై విచారణ జరగాలి

**టీడీపీ నేతల డిమాండ్, కూటమి పాలనపై వైసీపీ గోబెల్స్ ప్రచారం**

తిరుపతి, (చైతన్యరథం): రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణధామంగా తీర్చిదిద్దుతున్నారని టీడీపీ నేత నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆదివారం మీడియా ముందు యాదవ నాయకులు ఈతమాకుల హేమంత్ కుమార్ తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేసిన వైకాపా కూటమిపాలనపై కుట్రతో , అసత్యాలను గోబెల్స్ ప్రచారం చేస్తోందని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల దోపిడి పాలనలోని నిజాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని గతాన్ని గుర్తు చేశారు. వైకుంఠ ఏకాదశి బైరాగి పట్టెడ క్యూలైన్ల తొక్కిసలాటలో ఆరుగురు మృతుల ఘటనలో భక్తులు స్కూల్ గ్రౌండ్లో దర్శన టోకెన్స్ కట్టించుకోవడానికి ఎదురు చూస్తుంటే వైసీపీ కార్పోరేటర్కి సంబంధించిన వ్యక్తులు వీఐపీల మాదిరిగా టోకెన్లు కట్టించుకోవడం వలనే ఈ తొ క్కిసలాట జరిగిందని ఇందుకు సాక్షాలు ఉన్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో విశాఖఉక్కు, పోలవరం ప్రాజెక్టు లాంటివి. ఎన్నో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా నిద్రావస్థ లో ఉండేవన్నారు. నేడు కేంద్రం ద్వారా వీటన్నింటికీ నిధులు సమకూర్చి సీఎం చంద్రబాబు విజయవంతమైన పాలనను కొనసాగిస్తున్నాంని అన్నారు. వైసీపీ హయాంలోఎదురైన కష్టాలు, నష్టాలు , దోపిడీలు, హత్యలు, మానభంగాలు లాంటి అన్నింటినీ ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మీడియా ముందు గుర్తు చేసుకున్నారు.

# ప్రజల సంతోషమే చంద్రబాబుకు ఆనందం

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**- తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో**

**- 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

గిద్దలూరు(చైతన్యరథం) : నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి 35 మందికి రూ.63,30,330 – 00 లు, అక్షరాల అరవై మూడు లక్షల ముప్పై వేల మూడు వందల ముప్పై రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు, పాలనాపరమైన సమస్యల పరిష్కారానికి ఎన్డీయే ప్రభుత్వం త్వరలోనే కొత్త పరిష్కార వేదిక ఏర్పాటు చేయనుందన్నారు. అందరి చేతిలో ఉండే మొబైల్లోని వాట్సాప్ ఫ్యూచర్ ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేలా వివిధ శాఖలను అనుసంధానిస్తూ, ప్రభుత్వం త్వరలోనే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకురానుందన్నారు. సాంకేతికను పాలనా పరమైన అంశాలకు జోడించడం ద్వారా ఇటు ప్రజలకు మేలు జరగడంతో పాటు, అటు రాష్ట్రాభివృద్ధి కూడా పరుగులు పెడుతుందన్నారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అర్ధవీడు మండలంలో షేక్ గౌస్ బాషాకు రూ.78,850/-. అయ్యవారిపల్లికి చెందిన సంగటి వరుణ్ తేజకు, రూ.4,00,000/-.బొల్లుపల్లికి చెందిన అంగం సుబ్బారావుకు రూ.30,000/-, బెస్తవారిపేట మండలంలో చెన్నుపల్లికి చెందిన నారు చెంచయ్యకు, , రూ.45,000/-, వంగపాడుకు చెందిన షేక్ ఖలిషా వలీకి,రూ.1,18,530/-శింగారపల్లికి చెందిన బోజ్జని జనార్ధన్కు రూ.1,27,920/- నేకునంబాద్కు చెందిన గవ్వల వెంకటరాజుకు, రూ.2,53,000/-మోక్షగుండంకు చెందిన బొల్లా గురువరెడ్డికి, రూ.52,150/- కంభం మండలంలో కంభం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ జిలానీకి, రూ.3,00,000/-, జలపాటి జస్వంత్కి, రూ.3,00,000/- మొగల ఖాదర్ వలికి, రూ.1,97,100/- కె గంగాభవానీకి రూ.1,26,720/- గిద్దలూరు మండలంలో చింత నాగేశ్వరరావకు రూ.2,00,000/- చిన్నబోయిన లక్ష్మి దేవికి రూ.1,30,300/-యాదగిరి రవీంద్రకు రూ.2,00,000/- పోతుగంటి పెద్ద నారయ్యకు రూ.4,00,000/- దమ్మరపు నాగరాజుకు రూ.97,520/- ఓబ్బిరెడ్డి శ్రీనివాస రెడ్డికి రూ.2,00,000/- బట్టబోతుల చిన్న ఓబులేసుకు రూ.2,04,220/- షేక్ కౌసర్కు రూ.40,500/- యన్నం శ్రీనివాస రెడ్డికి రూ.5,00,000/- షేక్ నూర్జహాన్కు రూ.1,21,830/- పానుగంటి విజయకు రూ.82,750/-సీహెచ్ సుదర్శన్ రెడ్డికి రూ.3,00,000/- తోట బాల ఈశ్వరమ్మకు రూ.1,27,300/- కొమరోలు మండలంలో బొగ్గరపు మంజులకు రూ.2,00,000/- శింగంసేట్టి బాల నరసింహులు తండ్రి పెంచలయ్య, బాలిరెడ్డిపల్లి గ్రామం, రూ.75,000/- కలగొట్ల గురవయ్య తండ్రి గురవయ్య, పాసుపల్లి గ్రామం, రూ. 93,600/- దద్దనాల నగేష్, రాజుపాలెం గ్రామం, రూ.2,21,590/- యెదురు పెద్ద మరియమ్మ భర్త మరియదాస్, తాతిరెడ్డిపల్లి గ్రామం, 23,920/- రాచర్ల మండలంలో 31. మందాడి వెంకటేశ్వర్లుకు రూ.30.600/- మోతుకూరి చిన్న పీరయ్యకు రూ.2,74,620/- పిడతల వసుధకు రూ.3,00,000/- కోరే సుబ్బా రామయ్యకు రూ.3,00,000/-. యల్లా నేహకు రూ.2,07,310/- విలువైన చెక్కులు అందజేశారు.





# ఓబవ్వ ధీరత్వానికి ప్రతీకగా విగ్రహం ఏర్పాటు

◆ఉరాల కళాకారులకు పెన్షన్ అంశం సీఎం దృష్టికి

◆సీసీ రోడ్లు లేని దళిత కాలనీలు ఉండకూడదు

◆ఓబవ్వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్పష్టీకరణ

మడకశిర (చైతన్యరథం): చిత్రదుర్గ కోట సామంతరాజుల రాజ్యాన్ని శత్రుసైన్యం నుండి కాపాడేందుకు వీరోచిత పోరాటం చేసిన వీరవనిత ఓబవ్వ ధైర్యసాహసాలు కొనియాడదగినవి అని, ఓబవ్వ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, మందలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఓబవ్వ జయంతి కార్యక్రమానికి ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు ఉరాలు మోగిస్తూ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి కూడా కాసేపు ఉరాలు మోగించి కళాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ పల్నాడు సైన్యాధ్యక్షుడు మాల వీర కన్నమదాసు, ఒబవ్వ వంటి పోరాట వీరుల చరిత్రను తెలియజేసేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఒబవ్వ జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు. డప్పు కళాకారులకు ప్రతినెల పెన్షన్ వస్తున్న విధంగా ఉరాలు మోగించే మాల కళాకారులకు కూడా పెన్షన్ ఇప్పించే విషయాన్ని ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఏ దళిత కాలనీ సీసీ రోడ్లు లేకుండా ఉండకూడదని, సీసీ రోడ్లు లేని ప్రాంతాల్లో త్వరితగతిన రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు, మంచినీటి వ్యవస్థ, పాఠశాలలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, డైరెక్టర్ కమలమ్మ, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాల తాలూకా అధ్యక్షులు పాండురంగప్ప, బసవరాజు, బుడ్డన్నగారి సోము, మండలాల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, లక్ష్మీనారాయణ, గణేష్, క్లస్టర్ ఇన్చార్జిలు, అన్ని అనుబంధ కమిటీల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్రీడలతో మానసిక ఉల్లాసం

◆ మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి స్పష్టీకరణ

నల్లమాడ (చైతన్యరథం): క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడలో నిర్వహించిన పల్లె సింధూరరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఓటమి ప్రతి విజయానికి తొలిమెట్టు అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 36 జట్లు పాల్గొని ఫైనల్‌లో కొత్త చెరువు జట్టుపై గెలుపొందిన నల్లమాడ జట్టుకు విన్నర్‌గా రూ.20116 లను మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. రన్నర్‌గా నిలిచిన కొత్త చెరువు జట్టుకు రూ.10116 లను మాజీ మంత్రి అందజేశారు. నగదుతోపాటు అత్యంత ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు మెడల్స్, ప్రోత్సాహక బహుమతులు మాజీ మంత్రి అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు మంజునాథ్ రెడ్డి , అబ్బాస్ , మైలె శంకర్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితోపాటు సీఐ నరేందర్ రెడ్డి, మండల కన్వీనర్ మైలే శంకర్ , మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, సలాం ఖాన్ , చాముల నాయక్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న, అబ్బాస్,బుట్టి నాగభూషణం, పాపారాయుడు, కేశవ రెడ్డి, రమణ ,ప్రసాద్ రెడ్డి ,మధు ,శ్రీరాములు, రామచంద్ర , చంద్ర ,మహేష్ , మల్లి, హరి మణెమ్మ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సమస్యలపై సంఘ నేతలతో చర్చ

బద్వేల్ (చైతన్యరథం): ఆర్యవైశ్య సమస్యల గురించి చర్చించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తెలిపారు. అనకాపల్లిలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తెలిపారు. అనంతరంఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యను నూతనంగా ఎన్నికైన అనకాపల్లి కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.







# ముఖ్యమంత్రి హామీలకు 24 గంటల్లోనే కార్యరూపం

◆పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

కడప (చైతన్యరథం): మైదుకూరు పట్టణంలో శనివారం ముఖ్యమంత్రి వెళ్తూర్ల విష్ణు వందన కుటుంబానికి ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ శ్రీధర్ తక్షణమే స్పందించారు. వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందించారు. వివరాల్లోకి వెళితే.. స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత దివస్ (ప్రతి నెల 3వ శనివారం) అమలుకు శ్రీకారం చుట్టేందుకు శనివారం మైదుకూరు మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినాయకనగర్‌లో నివాసముంటున్న వేల్తుర్ల విష్ణు వందన నివాసాన్ని సందర్శించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చు అన్న ప్రభుత్వ సూచనలను తూచా పాటిస్తూ ఇంట్లోనే కిచెన్ గార్డెన్, పూల మొక్కలను పెంచుతూ ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన గృహిణీ విష్ణు వందనను అభినందించారు. వారి కుటుంబ జీవన స్థితిగతులను, కుటుంబ సభ్యుల విద్య ఉద్యోగ ఉపాధి ఆదాయ వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వందన కుటుంబ సభ్యులు వారి కుటుంబ జీవనం మెరుగు కోసం, కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ప్రభుత్వ సాయం కోరుతూ వినతిపత్రాలను ముఖ్యమంత్రికి అందజేశారు. దీనిపై వారికి తప్పక సాయం చేస్తామని హామీ ఇస్తూ అర్హతలనుబట్టి వెంటనే వారి కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల లోపే అర్జీదారుల కుటుంబానికి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి విష్ణు వందన నివాసానికి వెళ్లారు. ఆ కుటుంబానికి సంబంధించి మొత్తం 6 వినతులు అందగా రెండింటిని వెంటనే తీరుస్తూ మిగతా వాటికి సంబంధించి. వారి అర్హతలు,ప్రభుత్వ నిబంధనలు, షరతులకు లోబడి వారు కోరిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 1) వి.సుబ్బారాయుడుకు డిఆర్డీఏ ద్వారా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తూ అనుమతి పత్రాన్ని అందించారు. 2) రెండు కాళ్ళు పనిచేయని లక్ష్మీదేవికి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం నుండి వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. 3) ఉపాధికి వెల్డింగ్ మిషన్ కోసం ఆర్థిక సాయం కోరిన సుబ్బారాయుడుకు పరిశ్రమల శాఖ, మెప్మా ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు వారి నుండి కొటేషన్ కూడా తీసుకున్నారు. 4) గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విష్ణు వందనకు నైపుణ్యాలను పరిశీలించి డిఆర్డీఏ శాఖలో ఔట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. 5) జీవనోపాధి మెరుగు కోసం టాక్సీ వాహనం (ఎత్రిగా) కొనుగోలు చేసేందుకు వి.నాగేంద్ర బాబుకు ఆర్థిక సాయం అందించేందుకు బీసీ కార్పోరేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. 6) బి.టెక్ పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న నీరజ్ చందుకు అర్హత ప్రమాణాలను బట్టి జాబ్‌మేళా సమయంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందించిన వెంటనే ఆయన ఇచ్చిన హామీల మేరకు 24 గంటల్లోపే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా అధికారులు తమ ఇంటికొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు తీసుకోవడం అభినందనీయమని విష్ణు వందన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ) విధానం అర్జీదారుల్లో ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్‌రెడ్డి, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కళ్యాణదుర్గం (చైతన్యరథం): అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అక్కడికక్కడే మృతి చెందారు. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరూ కిందపడ్డారు. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన ఫరూక్ (25), నాసిర్ (18)గా గుర్తించారు. సంఘటనా స్థలానికి కళ్యాణదుర్గం పోలీసులు చేరుకుని మృతదేహాలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

### ◆ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్ష, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు.

ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్టం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపైనా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

యువత అంకుర సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. దీంతో స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని.. సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని.. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. నేటి యువత తమ అభివృద్ధి గురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషి చేస్తోందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన అంకుర సంస్థ ద్వారా నిరాశ్రయులకు సహాయం చేస్తున్నారని ప్రశంసించారు.





### సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసు

## నిందితుడు బంగ్లాదేశీయుడే..!

### ◆ముంబయి పోలీసుల వెల్లడి

ముంబయి: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన నిందితుడు బంగ్లాదేశీయుడేనని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఆదివారం ముంబయిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు పలు విషయాలు వెల్లడించారు. నిందితుడికి బంగ్లాదేశ్‌తో సంబంధాలు ఉండవచ్చని పేర్కొన్నారు. ఈనెల 16న తెల్లవారుజామున సైఫ్ అలీఖాన్‌పై ఆయన ఇంట్లోనే దాడి జరగ్గా బాంద్రా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఓ నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్‌గా పేర్కొన్నారు పోలీసులు.

నిందితుడు దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ఇంట్లోకి ప్రవేశించాడని.. అతను బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. అతని వద్ద భారత్‌కు చెందిన గుర్తింపు పత్రాలు లేవని డీసీపీ దీక్షిత్ గేదం తెలిపారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన తర్వాత పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడని పేర్కొన్నారు. ఐదారు నెలల కిందట ముంబయికి వచ్చినట్లు వివరించారు. మొదట నిందితుడు హౌస్‌కీపింగ్ ఏజెన్సీలో పని చేసేవాడని పేర్కొన్నారు. నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, కస్టడీకి కోరనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేసు విచారణ జరుగుతుందన్నారు. నిందితుడిని పోలీసులు ఆదివారం తెల్లవారుజామున థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలోనే అతడు కార్మికులతో కలిసి నివాసం ఉంటున్నాడు. బంగ్లాదేశ్ నుంచి భారతదేశానికి రావడానికి అనేకసార్లు తన పేరును మార్చుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

## నా కొడుకును శిక్షించండి

### ◆ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచారం కేసు దోషి తల్లి

కోల్‌కతా: ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను కోల్‌కతా కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై అతడి తల్లి స్పందించారు. తన కొడుకు తప్పు చేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని.. వైద్యురాలు పడిన బాధను.. నరకాన్ని తాను అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేశారు.

"నా కొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో.. కానీ ఓ అమ్మాయి పట్ల ప్రవర్తించిన తీరుకు.. సంజయ్‌కు జీవించే హక్కు లేదు. అతడికి మరణశిక్ష విధించినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏ తల్లీ ఊరుకోదు" అని ఆమె అన్నారు.

ఈ కేసుపై సుప్రీం కోర్టుకు వెళ్తారా అని మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ సోదరి మాట్లాడుతూ.. ఆ ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తామెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తో పాటు మరికొంతమంది ఉన్నట్లు కథనాలు వస్తున్నాయని.. ఈ విషయంపై పోలీసులు, సీబీఐ క్షుణ్ణంగా దర్యాప్తు చేసి తగిన శిక్ష విధించాలని కోరారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విధించబోయేదీ సోమవారం ప్రకటించనున్నట్లు కోల్‌కతాలోని సియాల్దా అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ శనివారం తెలిపారు.

## రాహుల్‌గాంధీకి చరిత్రపై అవగాహన లేదు

### ◆బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ధ్వజం



అహ్మదాబాద్: రాహుల్ గాంధీకి చరిత్రపై అవగాహన లేదని భారతీయ జనతా పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ధ్వజమెత్తారు. ఆయన తండ్రి, నానమ్మ, ముత్తాతలు రాజ్యాంగాన్ని తారుమారు చేయడానికి చేసిన ప్రయత్నాల గురించి రాహుల్‌గాంధీకి తెలియదన్నారు.

అహ్మదాబాద్‌లో ఆదివారం బీజేపీ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నడ్డా మాట్లాడుతూ, 65ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం, దాని స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. దేశంపైనే కాంగ్రెస్ పోరాటం చేస్తోందని ఇటీవల రాహుల్ చేసిన వ్యాఖ్యలపైనా జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

"భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. చరిత్ర గురించి వారికి అవగాహన లేదు. విషయాలను అర్థం చేసుకోకుండా కేవలం రాసి ఇచ్చిన ప్రసంగాలను మాత్రమే ఆయన చదువుతారు. 76వ గణతంత్ర దినోత్సవం చేసుకుంటున్న వేళ... రాజ్యాంగాన్ని ఎవరు మార్చారు. ఎవరు రక్షించారు, ప్రాథమిక నిబంధనలను ఎవరు నాశనం చేశారు.. అనే విషయాలను గుర్తు చేసుకోవాలి" అని జేపీ నడ్డా పేర్కొన్నారు.

రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకుండా, చదవకుండా.. వాటి ప్రతిని చేత పట్టుకొని తిరుగుతున్న కొందరిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నడ్డా విమర్శించారు. రాహుల్ తండ్రి రాజీవ్ గాంధీ, ముత్తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ చేసిన ప్రయత్నాల గురించి రాహుల్‌కు తెలియవన్నారు. ఆ విషయాలన్నింటినీ రాహుల్ తెలుసుకోవాలని సూచించారు. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35(ఏ)లను అంబేద్కర్ వ్యతిరేకించినప్పటికీ.. భారత తొలి ప్రధాని నెహ్రూ వాటిని అమలు చేశారని బీజేపీ అధ్యక్షుడు నడ్డా విమర్శించారు.

## మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం

### ◆పరుగులు తీసిన భక్తులు



ప్రయాగరాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి క్రమంగా మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయని తెలిపారు. మరోవైపు, దట్టమైన పొగ వ్యాపించడంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

"మహా కుంభమేళాలోని సెక్టార్ 19 వద్ద గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఆ మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయి. కుంభమేళా వద్ద భద్రతా ఏర్పాట్లలో భాగంగా అప్పటికే ఉంచిన అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశాయి. సమీపంలోని టెంట్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం" అని పోలీసులు తెలిపారు.

మరోవైపు, ఈ ఘటనపై మహా కుంభమేళా నిర్వాహకులు విచారం వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటన ప్రతిఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టిందని తెలిపారు. అందరూ సురక్షితంగా ఉండాలని గంగా మాతను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సత్యరాజ్ కుమార్తె దివ్య డీఎంకేలో చేరిక

చెన్నై: ప్రముఖ సినీనటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య సత్యరాజ్ డీఎంకేలో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ సమక్షంలో ఆదివారం ఆమె డీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. పోషకాహార నిపుణురాలైన దివ్య సత్యరాజ్ డీఎంకేలో చేరిన విషయాన్ని ఆ పార్టీ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, పార్టీ నేతలు కేఎన్ నెహ్రూ, పీకే శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్‌ను కలిసిన సమయంలో డీఎంకేలో చేరుతున్నట్లు పెద్దఎత్తున ఊహాగానాలు వచ్చాయి. అయితే, అది మర్యాదపూర్వక భేటీయేనని, ఇరు కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు.

తాజాగా డీఎంకేలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటి నుంచే డీఎంకే విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆ పార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె.. తానొక పోషకాహార నిపుణురాలినని, డీఎంకే ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చే పార్టీ అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను, అన్ని మతాలను గౌరవించే పార్టీ డీఎంకే అని పేర్కొన్నారు.

# త్వరలో డొనాల్డ్ ట్రంప్ భారత్ పర్యటన?

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈమేరకు పలు ఆంగ్లపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి.

తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం.



మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్ హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది. ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

ఇదిలావుండగా ఇటీవల ట్రంప్ చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ప్రపంచ శాంతి కోసం ఇరువురం కలిసి సాధ్యమైనంత మేరకు కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. కాబోయే అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి జిన్పింగ్ హాజరుకావడం లేదని చైనా ఇదివరకే పేర్కొంది. తమ ప్రతినిధిగా వైస్ ప్రెసిడెంట్ హాన్ జెంగ్‌ను పంపించనున్నట్లు వెల్లడించింది. భారత్ తరపున విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ప్రమాణస్వీకారానికి హాజరుకానున్న విషయం తెలిసిందే. 47వ అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్ ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది. మరోవైపు ప్రమాణస్వీకార నేపథ్యంలో ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, కుమారుడు బారన్‌లు డల్లాస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.

## యుద్ధాన్ని పునఃప్రారంభించే హక్కు మాకు ఉంది: నెతన్యాహు

ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని పునఃప్రారంభించే హక్కు తమకు ఉందంటూ వ్యాఖ్యానించారు. అంగీకరించినట్లుగా విడదల చేయనున్న బందీల జాబితాను మేము స్వీకరించే వరకు ముందుకు సాగలేం. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ఇజ్రాయెల్ సహించదు. హమాస్ మాత్రమే బాధ్యత వహించాలి' అని ప్రధాని కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అమెరికా మద్దతుతో యుద్ధాన్ని తిరిగి ప్రారంభించే హక్కు తమకు ఉందని నెతన్యాహు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



గత 15 నెలలుగా ఇజ్రాయెల్–హమాస్ మధ్య పోరుతో గాజా అట్టుడికింది. ఈ నేపథ్యంలో అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇది స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో కొనసాగే ఈ ఒప్పందానికి ఇజ్రాయెల్ క్యాబినెట్ సైతం ఆమోదించింది. తొలి దశలో 42 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణ కొనసాగుతుంది. ఈక్రమంలోనే తమ చెరలో ఉన్న 33 మంది బందీలను హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా తమ కారాగారాల్లో ఉన్న 737 మంది పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ స్వేచ్ఛ కల్పించనుంది.

ఖైదీలతో పాటు.. 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో సంబంధం లేని 1,167 మంది గాజా వాసులకూ స్వేచ్ఛ కల్పించనుంది. తొలి దశలో జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగనున్నాయి. భారీస్థాయిలో మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించనుంది. రెండో దశలో మిగిలిన బందీలను హమాస్ విడుదల చేస్తుంది. అయితే ఇందుకు కాల్పుల విరమణను శాశ్వత కాల్పుల విరమణగా మార్చేందుకు ఇజ్రాయెల్ అంగీకరించాలి.



## ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతుల భేటీ

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుల్లో ఒకరు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ ట్రంప్‌తో భేటీ అయ్యారు. అయితే, తాజా భేటీలో అంబానీ–ట్రంప్ చర్చలకు సంబంధించిన వివరాలు తెలియరాలేదు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారంనాడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 18న అంబానీ దంపతులు అమెరికా చేరుకున్నారు. ఈ క్రమంలో ట్రంప్ ఏర్పాటు చేసిన 'క్యాండిలైట్ డిన్నర్'లో అంబానీ దంపతులు పాల్గొన్నారు. దాదాపు 100 మందికి ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ జాబితాలో భారత్ నుంచి వీరిద్దరే ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

వాషింగ్టన్‌లో ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు విందులో ట్రంప్, ముకేశ్ దంపతులు భేటీ అయ్యారని రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు డొనాల్డ్ ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలిపారని పేర్కొంది. ఈ సందర్భంగా ట్రంప్ నాయకత్వంలో భారత్–అమెరికా మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## అమెరికాలో నిలిచిన టిక్‌టాక్ సేవలు




వాషింగ్టన్: ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో తన సేవలను నిలిపివేసింది. జనబాహుల్యంలో విశేష ఆధరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ ప్రకటించింది. ఈ మేరకు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు తన సేవలను మూసివేస్తున్నట్లు మెసేజ్‌లు పంపిస్తున్నది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ స్క్రీన్ షాట్ తెగ షేరింగ్ అవుతున్నది. సరిగ్గా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం స్వీకారం చేయనున్న ఒక్కరోజు ముందే టిక్‌టాక్ సేవలు నిలిచిపోవడం గమనార్హం.

అమెరికాలో టిక్‌టాక్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం జనవరి 19 నుంచి అమల్లోకి రానుంది. దీంతో ఈ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం అంటూ టిక్‌టాక్ తన వినియోగదారులకు సందేశం పంపించింది. కాగా, 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించాయి. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీంకోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.



## ప్రధాని మోదీతో పాడ్‌కాస్ట్

### ◆ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మాన్ స్పష్టీకరణ

భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను త్వరలో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తానని అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు, పాడ్‌కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ పేర్కొన్నారు. తాను త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

'నేను భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తా. ఇది ఫిబ్రవరి చివరిలో ఉంటుంది. ఇప్పటివరకు భారత్‌ను ఎప్పుడూ సందర్శించలేదు. అక్కడి శక్తిమంతమైన, చరిత్రాత్మక సంస్కృతి, అద్భుతమైన ప్రదేశాలను సందర్శించేందుకు ఎదురు చూస్తున్నా' అని ఫ్రిడ్‌మాన్ రాసుకొచ్చారు. అయితే, ఈ పాడ్‌కాస్ట్‌పై ప్రధాని కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫ్రిడ్‌మాన్ 2018 నుంచి 'లెక్స్ ఫ్రిడ్‌మాన్' పేరుతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తున్నారు. సైన్స్, టెక్నాలజీ, స్పోర్ట్స్, రాజకీయ రంగాల్లోని ప్రముఖులతో ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెనెస్కీలతో సహా అనేక మందిని ఇంటర్వ్యూ చేశారు. ఆయనకు యూట్యూబ్‌లో 4.5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు.

## గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి

గాజాలో ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 8.30 గంటలకే ఇది అమల్లోకి రావాల్సి ఉండగా.. దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్– హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రస్తకే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా.. 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమయ్యిందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో.. కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.

# జట్టు ఎంపికపై గంభీర్, రోహిత్ మధ్య విభేదాలు?

ముంబయి: టీమిండియా జట్టు ఎంపికలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య భేదాభిప్రాయాలు తలెత్తినట్లు సమాచారం. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అజిత్ అగార్కర్ సారథ్యంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్, ఫిబ్రవరి 19న చాంపియన్స్ ట్రోఫీ మొదలవుతాయి. ఈ ట్రోపీ కోసం రోహిత్ నాయకత్వంలో 15 మంది ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేశారు. ఇంగ్లాండ్ సిరీస్‌కు అదనంగా పేసర్ హర్షిత్ రాణాకు చోటునిచ్చారు. శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ల ఎంపిక విషయంలో కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య అభిప్రాయభేదాలు తలెత్తినట్లు వార్తలొస్తున్నాయి. హార్దిక్ పాండ్యకు వైస్ కెప్టెన్ బాధ్యతలు కట్టబెట్టాలని గంభీర్ అనుకున్నాడట. అయితే, శుబ్‌మన్ గిల్‌ను ఉప సారథిగా నియమించాలని రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్



అజిత్ అగార్కర్ పట్టుబట్టారట. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో రాణించిన సంజు శాంసన్‌కు జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. శాంసన్‌ను తీసుకోవాలని గంభీర్ భావించాడట. కానీ, రోహిత్, అగార్కర్ మద్దతుతో పంత్ ఎంపికయ్యాడని సమాచారం. విజయ్ హజారే టోర్నీ సందర్భంగా కేరళ నిర్వహించిన శిబిరానికి దూరంగా ఉండటం, దేశవాళీ జట్టులో ఆడకపోవడం శాంసనుకు ప్రతికూలంగా మారాయి.

**కేసీఏపై శశిథరూర్ విమర్శలు**

మంచి ఫామ్లో ఉన్నా సంజు శాంసన్ భారత జట్టుకు ఎంపికకాకపోవడంతో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్.. కేరళ క్రికెట్ అసోసియేషన్ (కేసీఏ)పై విమర్శలు గుప్పించారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హాజారే ట్రోఫీ టోర్నమెంట్ల మధ్య శిక్షణా శిబిరానికి హాజరుకాలేకపోయినందుకు చింతిస్తూ కేసీఏకి శాంసన్ ముందుగానే లేఖ రాశాడు. అయినా జట్టు నుంచి తొలగించారు. ఇప్పుడు అది శాంసన్‌ను జాతీయ జట్టు నుంచి తప్పించడానికి దారితీసిందంటూ.. ట్విటర్ (ఎక్స్)లో పోస్ట్ చేశాడు. మంచి ఫామ్లో ఉన్నా క్రికెట్ పాలకుల ఈగో వల్ల శాంసన్ కెరీర్ నాశనమైందని శశిథరూర్ విమర్శించాడు.

# రంజీలో ఆడనున్న జడేజా



రాజ్‌కోట్: దేశవాళీ క్రికెట్‌కు మళ్లీ స్టార్ కల రానుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో అందుబాటులో ఉంటే ఆటగాళ్లు తప్పకుండా దేశవాళీ లీగుల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ స్పష్టం చేసింది. ఇందులో స్టార్ ఆటగాళ్లకూ మినహాయింపులు ఉండవని పేర్కొంది. దేశవాళీ క్రికెట్ కు ప్రాధాన్యం పెంచడం కోసం బోర్డు ఈ చర్యలు చేపట్టింది. దీంతో అగ్రశ్రేణి ఆటగాళ్లు సైతం దేశవాళీ క్రికెట్ బాటపడుతున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ 2015 తర్వాత తొలిసారి రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. గురువారం జమ్ముకశ్మీర్‌తో ఆరంభమయ్యే మ్యాచ్‌లో ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తానని పేర్కొన్నాడు. ఇలాఉంటే టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా రంజీ ట్రోఫీ బరిలో దిగనున్నాడు. ఈ విషయాన్ని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జయేవ్ షా ఆదివారం పేర్కొన్నారు. జనవరి 23 నుంచి రాజ్‌కోట్‌లో ఢిల్లీతో జరగనున్న మ్యాచ్‌లో జడేజా ఆడనున్నాడు. జడేజా 2023 జనవరిలో చివరగా రంజీ ట్రోఫీలో ఆడాడు. యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్ (ముంబయి), శుబ్‌మన్ గిల్ (పంజాబ్), రిషబ్ పంత్ (ఢిల్లీ) కూడా రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. రోహిత్ కలిసి యశస్వి ముంబయి తరఫున బరిలోకి దిగనున్నాడు. భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి మాత్రం రంజీలో ఢిల్లీ ఆడే తదుపరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. మెడనొప్పి కారణంగా సౌరాష్ట్రతో ఢిల్లీ మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదని డీడీసీఏ సీనియర్ ప్రతినిధి తెలిపాడు. మరోవైపు మోచేతి నొప్పి నుంచి కోలుకుంటున్న కేఎల్ రాహుల్ కూడా పంజాబ్‌తో కర్ణాటక మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశముంది.



# షకిబ్‌కు మరో షాక్

**◆అరెస్ట్ వారెంటు జారీ చేసిన ఢాకా కోర్టు**

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకిబ్ అల్ హసన్‌కు కష్టకాలం నడుస్తోంది. దేశ, విదేశీ బోర్డులకు సంబంధించి లీగుల్లో అతడు బౌలింగ్ చేయకుండా ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ మండలి నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తాజాగా అతడికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్ న్యాయస్థానం షకీబ్‌పై అరెస్టు వారెంట్ జారీ చేపింది. ఐఎస్ఐసీ బ్యాంకుకు సంబంధించి మూడు లక్షల డాలర్ల చెక్ బౌన్స్ కేసులో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని కోర్టు షకీబ్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈ కేసులో భాగంగా కోర్టు ఎదుట హాజరు కావాలని గతంలో అతడికి సమన్లు జారీ చేసింది. కానీ, షకీబ్ స్పందించలేదు. దీంతో ఆయనపై అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. షకీబ్ తో పాటు మరో వ్యక్తిపై కూడా అరెస్టు వారెంట్ జారీ అయింది. కాగా.. విద్యార్థుల ఆందోళనలతో షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ప్రధాని పదవికి రాజీనామా చేసి ఆమె దేశాన్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ప్రభుత్వంలో ఎంపీగా పని చేశాడు షకీబ్. బంగ్లాలో ఉద్రికత్త సమయంలో కెనడాలో జరిగిన ఓ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. నాటి నుంచి ఇప్పటివరకు దేశానికి తిరిగి రాలేదు. అయితే.. ఇటీవల మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌కు రెండు షాక్లు తగిలాయి. తొలుత ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అతడి బౌలింగ్‌పై నిషేధం విదించగా.. అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా బ్యాన్ విధించింది.

**ఖోఖో ప్రపంచ కప్..**

# విజేతగా భారత అమ్మాయిల జట్టు

ఢిల్లీ: ఖోఖో ప్రపంచకప్ లో భారత అమ్మాయిల జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో భారత్ 78-40తో నేపాల్‌ను చిత్తు చేసింది. ఖోఖో ప్రపంచ కప్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. తుది పోరు టర్న్ 1లో భారత్ దూకుడుగా ఆడి 34-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. తర్వాత నేపాల్ పుంజుకోవడంతో 35- 24తో రెండో టర్న్ ముగిసింది. మూడో టర్న్‌లో భారత్ మళ్ళీ దూకుడు పెంచి వరుసగా పాయింట్లు సాధించి అధిక్యాన్ని 49కి పెంచుకుంది. చివరి టర్న్‌లో నేపాల్ 16 పాయింట్లు సాధించడంతో 38 పాయింట్లతో భారత్ ఘన విజయం సొంతం చేసుకుంది.



**అండర్-19 మహిళల ప్రపంచ కప్..**

# వెస్టిండీస్‌ను చిత్తు చేసిన భారత్

కౌలాలంపూర్: అండర్-19 టీ20 మహిళల ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత అమ్మాయిలు తొలి మ్యాచ్లోనే ఆదరగొట్టారు. ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన పోరులో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాదించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన విండీస్.. భారత బౌలర్ల దాటికి 13.2 ఓవర్లలోనే 44 పరుగులకే కుప్పకూలింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి సునాయసంగా ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (4) నిరాశపర్చగా.. కమిలిని (16- నాటౌట్), సానికా చాల్కే (18-నాటౌట్) పరుగులు చేశారు. విండీస్ బ్యాటర్లలో అసబి క్యాలెండర్ (12), కెనికా కాసర్ (15) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టీమ్ ఇండియా బౌలర్లలో పరుణికా సిసోడియా 3, జోషిత 2, ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టారు.



# ఖో ఖో ప్రపంచ కప్ విజేత భారత్

న్యూఢిల్లీ: ఖోఖో పురుషుల ప్రపంచకప్ విజేతగా భారత్ నిలిచింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నేపాల్‌ను భారత జట్టు మట్టికరిపించింది. ఖోఖో ప్రపంచకప్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కాగా.. భారత్ తొలి ప్రపంచకప్‌లోనే విజయం సాధించింది. నేపాల్‌పై 54-36 తేడాతో భారత జట్టు గెలుపొందింది. తొలి టర్న్‌లో 26-0 ఆధిక్యంలో నిలిచింది. టర్న్2లో నేపాల్ పుంజుకొని 18




పాయింట్లు సాధించింది. ఇక టర్న్-3లో ముగిసే వరకు భారత్ 54-36 పాయింట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. అంతకు ముందు జరిగిన మహిళల ఫైనల్‌లో నేపాల్‌పై భారత జట్టును గెలుపొందింది.

ఫైనల్‌లో భారత్ 78-40 తేడాతో నేపాల్‌ను ఓడించింది. తుది పోరు టర్న్1లో భారత్ దూకుడుగా ఆడింది. దాంతో 34-0 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత నేపాల్ సైతం పుంజుకుంది. దాంతో స్కోర్ 34-24కి చేరింది. మూడో టర్న్‌లో భారత్ మళ్లీ విజృంభించి ఆధిక్యాన్ని 49కి పెంచుకుంది. చివరి టర్న్‌లో 16 పాయింట్లు సాధించగా.. 38 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఇక జాతీయ ఖోఖో జట్లకు ఒడిశా స్పాన్సర్‌గా వ్యవహరించింది. భారత ఖోఖో జట్లు విజయం ప్రపంచకప్ గెలువడంతో ఒడిశాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మూడేళ్ల స్పాన్సర్‌షిప్‌లో భాగంగా ఒడిశా రూ.5కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. 2025 నుంచి డిసెంబర్ 2027 వరకు స్పాన్సర్‌షిప్ కాలంలో రూ.15కోట్ల